www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 8 మార్చి 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

జాబ్‌మేళాలో 36 మంది ఎంపిక

నియామక పత్రాలు అందజేస్తున్న జెసి

ప్రజాశక్తి - అమలాపురం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వికాస ఆధ్వర్యంలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పన దిశగా శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ఫాక్సికాన్, ఐఫోన్ మ్యాను ఫ్యాక్చరింగ్ కంపెనీకి 28 మంది, ఇసుజు మోటార్స్ కంపెనీకి ఎనిమిది మంది ఎంపిక అయ్యారని వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వివిధ ప్రాంతాల నుంచి సుమారుగా 120 మంది నిరుద్యోగ యువతులు హాజరయ్యారని తెలిపారు. వీరిలో 36 మంది యువతులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరందరికీ జెసి టి.నిషాంతి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందించి నట్లు రమేష్ తెలిపారు.

ప్రజలపై మోయలేని భారాలు

- హామీలను అమలు చేయని కూటమి సర్కారు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు
- సమస్యలు వింటూ... చైతన్య పరుస్తూ..
- తాళ్లరేవులో సాగిన ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, తాళ్లరేవు

ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోయలేని భారాలు వేస్తున్నాయని, తొమ్మిది నెలల పాలనలో కూటమి ఇచ్చిన హామీలు అమలు కాలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక సమస్యలపై సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలను చైతన్య పరుస్తూ తమ యాత్రలు 17వరకూ జరుగుతాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈనెల 22 నుంచి 28 వరకు వివిధ రూపాల్లో ఆందోళన చేపడతామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్, మే నెలల్లో సమరశీల పోరాటానికి సిద్ధం అవుతామన్నారు.

సమస్యలు వింటూ.. వినతులు స్వీకరిస్తూ..

ఉదయం కాకినాడలో ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర అక్కడ నుంచి బయలుదేరి తాళ్లరేవు మండలంలో రాత్రి వరకు జరిగింది. గురజానపల్లి, సత్తరవు చొల్లంగి, చొల్లంగిపేట, మట్లపాలెం, రాఘవేంద్రపురం, పటవల, కోరంగి, పెద్దబొడ్డు, చిన్నబొడ్డు, సీతారామపురం గ్రామాల్లో సాగిన ఈ యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. దారి పొడవునా ప్రజలు సిపిఎం బృందానికి స్థానిక సమస్యలను ఏకరువు పెట్టారు. దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాల్లో ప్రజలు, నిరుద్యోగులు, రైతులు, ఉపాధి కూలీలు పలు సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు.

సైకిల్ యాత్రలో పాల్గొన్న వి.శ్రీనివాసరావు, తదితరులు

పింఛన్లు మంజూరు చేయట్లేదు

రాఘవేంద్రపురంలో ఉన్న దళిత కాలనీలోని బృందం పర్యటించింది. ఈ సందర్భంగా స్థానికులు దోనం రాఘవ, సత్యవతి, మచ్చ చిలకమ్మా, నాగరాజు తదితరులు పలు సమస్యలను బృందానికి వివరించారు.కొత్త పింఛన్లు మంజూరు చేయట్లేదన్నారు. తాగునీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, బయట కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. వ్యవసాయ పనులు లేక, ఉపాధి పనులు పూర్తిస్థాయిలో కల్పించక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు వారితో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంపై ఈ నెల 12న విజయవాడలో జరగనున్న ధర్నాకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురి విద్యుత్ బిల్లులను పరిశీలించారు. అక్కడ బిగిస్తున్న స్మార్ట్ మీటర్లను పరిశీలించారు. ప్రభుత్వం సర్దుబాటు, సర్ చార్జీల పేరుతో సామాన్యులపై బాదుడు సరికాదన్నారు. దళితులకు ఇవ్వాల్సిన ఉచిత విద్యుత్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు.

కూలి రూ.130 మించి రావట్లేదు...

చొల్లంగిలోని ఎస్‌సి కాలనీకి చెందిన ఉపాధి కూలీలు పండు గంగాభవాని, నాగలక్ష్మి, పెమ్మాడ కరుణకుమారి, వెంకటేశ్వరమ్మ తదితరులు మాట్లాడారు. ఉపాధి పనుల్లో కనీస వేతనం అందట్లేదన్నారు. వేసవిలో అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, అవి కూడా 10 వారాలుగా ఇవ్వలేదన్నారు. అడిగిన వారందరికీ పనులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకి రూ. 130 మించి కూలి రావడం లేదన్నారు. అలాగే స్థానికంగా డ్రెయినేజీలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వివరించారు. ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవిస్తున్న పరిస్థితి ఉందన్నారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతూ...

నిరుద్యోగ యువతతో....

ఉపాధి లేదు ఉద్యోగాలు లేవు

నిరుద్యోగులు కుంకి శివ, దిమ్మల చింటూ, సిద్ధు, శ్యామ్ కిషోర్ తదితరులు బృందం వద్ద తమ సమస్యలను ఏకరువు పెట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి పది నెలలైనా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వడం లేదన్నారు. ఉపాధి కోసం రాష్ట్రాలను దాటి తక్కువ జీతాలకు పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ హామీలు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ శాఖల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కాని వాటిని భర్తీ చేయడం లేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా అందట్లేదన్నారు.

కౌలు రైతులను ఆదుకోవాలి

పటవలలో పలువురు కౌలు రైతులతో సిపిఎం బృందాన్ని కలిసి సమస్యలను వివరించారు. కౌలు రైతులు దేగల చిట్టిబాబు, డి.చంద్రశేఖర్, చింతా బసవయ్య, కె.సత్తిరాజు, బి.చంద్రశేఖర్, కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు హరిబాబు మాట్లాడారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయన్నారు. అప్పులు చేసి పంటలను సాగు చేస్తున్నారన్నారు. గిట్టుబాటు ధర రాక, ప్రభుత్వ పథకాలు అందక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామన్నారు. మద్దతు ధర కల్పించాలని డిమాంఢ చేశారు. సమస్యలపై వినతిపత్రం అందివంచారు. అనంతరం పాత కోరంగిలోని ఐరన్ బ్రిడ్జిని సిపిఎం నేతలు పరిశీలించారు. ప్రజల అవసరాలను దష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా నాయకులు దువ్వా శేషబాబ్జి, కెఎస్.శ్రీనివాస్, ఎం.రాజశేఖర్, పలివెల వీరబాబు, సిహెచ్.రాజకుమార్, నీలపాల సూరిబాబు, సిహెచ్.రమణి, డి.క్రాంతి కుమార్, తిరుమలశెట్టి నాగేశ్వర్రావు, కె.సింహాచలం, కె.వీరబాబు, కె.సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.


పటవలలో కౌలురైతుల సమస్యలు వింటూ...

అన్ని రంగాల్లోనూ ఆమె...

నేడు అనేక రంగాల్లో మహిళలు అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకూ సకల రంగాల్లోనూ స్త్రీలు సమున్నత స్థానాల్లో విశేష కృషి చేస్తున్నారు. ఉత్పత్తి రంగంలో భాగస్వామ్యంతో మహిళా సాధికారతను సాధించేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారు. సరైన అవకాశాలు ఇస్తే వారు మరింత అభివృద్ధిని సాధిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉత్పత్తిలో స్త్రీల సమాన భాగస్వా మ్యంతోనే దేశం అభి వృద్ధి పథంలో పురోగమిస్తుంది. చట్టసభల్లో మహిళల కు సముచిత స్థానం నేటికీ లభించడం లేదు. రిజర్వే షన్ ప్రక్రియను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుం టున్నా యే తప్ప, మహిళలకు న్యాయం చేయాలనే ఆలోచ నలు పాలకులకు ఉండట్లేదు. స్త్రీలు స్వాతంత్ర్యానికి అనర్హులని చెప్పే మనుధర్మాన్ని మళ్లీ తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్న శక్తులు రాజ్యమేలు తున్న కాలం ఇది. ఇలాంటి సమయంలో అన్నింటినీ అధిగమించి పలువురికి స్ఫూర్తిగా నిలిచిన కొందరి మహిళామణుల మనస్సులోని భావాలు వారి మాటల్లోనే....

సంకల్పం, పట్టుదల ఎంతో ముఖ్యం



ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా మన జిల్లాలో మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ అందరి సంకల్పం, శక్తి, పట్టుదల మన సమాజానికి ఎంతో ముఖ్యమైనవి. మీరు కుటుంబాల్లో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో, సమాజంలో స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో, మీకు అవసరమైన అన్ని అవకాశాలు అందుబాటులో ఉండేలా చేయడంలో నా పూర్తి సహాయ సహకారం ఉంటుంది. మీరు ఇంకా ఎక్కువ విజయాలను సాధించాలని, ఆరోగ్యంగా, సంతోషంగా, సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను.

-టి.నిషాంతి, జెసి,
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

అన్ని రంగాలలో మహిళలు రాణిస్తూ ముందు వరుసలో నిలబడి విజయాలు సాధిస్తున్న ందుకు ఆనందంగా ఉంది. అంతేకాకుండా సమాజంలో నేటికీ మహిళలు ఎదుర్కొంటున్న సవాళు సమస్యలపై పరిష్కార దిశగా మహిళలకు అవగాహన కల్పిస్తూ చైతన్య పరచాలి. మహిళల హక్కులతో పాటు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సహకార రంగాలపై అవగాహనతో ముందుకు వెళ్లాలి. విజయాలు సాధించాలి. మహిళా సాధికారత సాధించిన రోజునే దేశం కూడా పురోగతి చెందుతుంది. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతి మహిళకు నా తరపున ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

- బిఎల్ఎన్.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి

మహిళలపై దాడులను అరికట్టాలి

మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి. లైంగిక వేధింపులు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానన్న కూటమి ప్రభుత్వం ఇంతవరకు వాటి ఊసే లేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించినా అమలకు మాత్రం నోచుకోలేదు. మహిళా సాధికారత కోసం మాట్లాడే పాలకులు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించి అమలు చేయాలి. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు అరికట్టాలి.

- టి.నాగ వరలక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఉచితంగా మందులు అందజేస్తున్న ఎంఎల్ఎ

ఘనంగా 'జన ఔషధి' వార్షికోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో పిఎం జన ఔషధి కేంద్రాల 7వ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ ఆర్థిక భారంతో మందులు కొనలేని పరిస్థితులలో ఉన్న పేదవర్గాలకు ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాలు ఒక వరంగా మారాయనితెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం దుర్గా రావు దొర మాట్లాడుతూ జన ఔషధి కేంద్రాల ద్వారా, ప్రజలు తక్కువ ధరలో బ్రాండెడ్ మందులతో సమానంగా ఔషధ ఔషధాలను పొందగలుగుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా 10 జన ఔషధీ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. వార్షికోత్సవం పురస్కరిం చుకొని ఆసుపత్రిలోని రోగుల వ్యాధి నివారణ ఔషధాలను ఉచితంగా ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డిసిహెచ్ఎస్ డాక్టర్ కార్తీక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకరరావు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రూపేష్, మున్సిపల్ కమిషనర్ రాజు, ప్రజా ప్రతినిధులు ఎం.ప్రభాకర్, ఎ.జయలక్ష్మి, పి..ధర్మపాల్, నల్ల చిట్టిబాబు, వలవల శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అమలాపురంలో ర్యాలీలో పాల్గొన్న జెసి టి.నిషాంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలుచోట్ల ర్యాలీలు , అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

అమలాపురం: సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమని జెసి టి.నిషాంతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన సెంటర్ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి ర్యాలీనీ ఆమె స్థానిక కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, డిఆర్‌డిఎ మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు. **కొత్తపేట:** విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్ఐ జి.సురేందర్ అన్నారు.


కొత్తపేట భాష్యంలో విద్యార్థినులతో ఎస్ఐ జి.సురేందర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఐ పిలుపుమేరకు మహిళలకు ఆత్మరక్షణకై అవగాహన కార్యక్రమం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగింది. కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ లో మార్షల్ హార్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు వారి ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ యం.లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపల్ ఎన్.రమాజ్యోతి, కోచ్ జి. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమానికి తెలుగు మహిళలందరూ హాజరు కావలసిందిగా కోరారు. **ఆలమూరు:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మూలస్థానం జడ్పి ఉన్నత పాఠశాలలో న్యాయవాది, వెన్నెల సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేమగిరి నరసింహమూర్తి ఆధ్వర్యంలో మహిళా స్వావలంబన సదస్సు సర్పంచ్ లంక వరప్రసాదరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు భావిశెట్టి తాతాజీ, వార్డ్ మెంబర్ తోట నాగేశ్వరరావు, హెచ్ఎం జి.సీతారామ శర్మ, కార్యదర్శి సిహెచ్.వీరమాత, ఎంఎల్‌హెచ్‌పి సిహెచ్ఒ. హెలెన్, యానిమేటర్స్ సువర్ణ, వనజ, చంద్రకళ, అంగన్‌వాడీ విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** చెయ్యేరు శ్రీనివాసా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎమ్.శీనివాస కుమార్ అధ్యక్షోపన్యాసం చేస్తూ వివిధ నారీమణులు ఆయా రంగముల్లో చేసిన కషిని ఫవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విశదీకరించారు. ముఖ్య గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లాకు చెందిన ప్రముఖ షుగురు వ్యాధి నిపుణులు డాక్టర్ జి.అంజలి ప్రసంగిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా కొనసాగుతూ నేటి మహిళామణులు కూడా ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థినులకు వివిధ అంశములైన పవర్ పాయింట్ ప్రెజంటేషన్, మెహందీ, పోస్టర్ విభాగము, వ్యాసరచన పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కారక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డివిఎస్ఎస్.వర్మ, కళాశాల పాలకవర్గ సభ్యులు సందీప్‌లు, కళాశాల విద్యాశాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి, కళాశాల మహిళా సాధికారత విభాగపు సభ్యులు జగదీశ్వరి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఉప్పూడి బేతని ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లోనూ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. కాట్రేనికోన పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలిమ పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. **ఉప్పలగుప్తం:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భీమనపల్లి శిరంగు రంగ నాయకమ్మ జడ్‌పి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం,ఎన్. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీడీ కామన మధుసూదనరావు, ఉపాధ్యాయులు ఆరవ నాయుడు, లక్ష్మి, శారద, పూర్ణిమ, అనురాధ, అనంతలక్ష్మి, శ్రావణి, పూర్ణిమ, రత్నకుమారి, రాజేశ్వరి, లలిత, మంగాదేవి పాల్గొన్నారు.

ఉప్పూడి బేతని హైస్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు


భీమనపల్లిలోఎంపిటిసి సభ్యురాలు నాగరత్నకుమారికి సత్కారం

సమావేశంలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి, పాల్గొన్న టి.నాగ వరలక్ష్మి

ఐద్వా ఆధ్వర్యంలో..

ప్రజాశక్తి - అమలాపురం

శ్రామిక మహిళ సిఐటియు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు శుక్రవారం స్థానిక ప్రకాశం వీధిలోని యుటిఎఫ్ హోమ్‌లో నిర్వహించారు. ఈ సదస్సుకు శ్రామిక మహిళ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కె.కృష్ణవేణి అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది అనేకమంది శ్రామిక మహిళల పోరాట ఫలితంగా మహిళలకు ఈ హక్కులు వచ్చాయన్నారు. వీటిని పక్కదోవ పట్టించడం కోసం ప్రభుత్వాలు ఫ్యాషన్ షోలు, ఆటల పోటీలు, వంటలు పోటీలు పెడుతున్నారన్నారు. ఈ వైఖరి మారాలని ఆమె కోరారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు వేయాలని మహిళలపై హింస దాడుల ఆపాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐద్వా కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానన్న కూటమి ప్రభుత్వం ఇంతవరకు వాటి ఊసే లేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించినా అమలకు మాత్రం నోచుకోలేదని, మహిళా సాధికారత కోసం మాట్లాడే పాలకులు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించి అమలు చేయాలని లేకుంటే రాబోయే కాలంలో మహిళలందరూ ఒక్కటే మరిన్ని ఉద్యమాలు చేపడతారని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు బి.వెంకటలక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎస్తేరు రాణి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు హమీ దునిష, టౌన్ కార్యదర్శి లావణ్య, మండల కార్యదర్శి సుశీల, వెంకటలక్ష్మి, రత్నకుమారి, కుసుమ, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలో శుక్రవారం జిల్లా బాలల పరిరక్షణ యూనిట్, జిల్లా చైల్డ్ లేబర్ ఆఫీస్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మండలంలో ఉన్న టిఫిన్, భోజన హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, బట్టల షాపులు, ఇటుకబట్టీలు మొద లైన దుకాణలలో బాల కార్మిక వ్యవస్థ గురించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో లేబర్ ఆఫీసర్ ఎ.విజయ ప్రకాష్ మాట్లాడుతూ చిన్న పిల్లలను అనగా 14 సంవత్సరాలు లోబడి ఉన్న వారిని మీ షాపుల్లో పనికి పెట్టుకోకూడదని అన్నారు. అలా పెట్టుకున్నట్టయితే బాలల హక్కుల రక్షణపై ప్రభుత్వం తీసుకునే చర్యలకు మీరు బాధ్యులు అవుతారని అన్నారు. అలాగే ప్రతి షాపులలో లేబర్ సర్టిఎ౯ కెట్లు డిస్‌ప్లే చేయాలని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాయవరం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పిఎస్.కార్తీక్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది ఎం.మహాలక్ష్మణ్, ఎంఇఒ, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ముక్తేశ్వరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్న సిబ్బంది

గురుకుల పాఠశాలలో ప్రవేశాల గడువు పొడిగింపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి గాను బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగిస్తూ గురుకుల సొసైటీ కార్యదర్శి నుండి ఉత్తర్వులు వెలువడ్డాయని ప్రిన్సిపల్ టి గంగాభవాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు .రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో ప్రవేశాల్లో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం గురుకుల బాలికల పాఠశాలలో 5వ తరగతిలో చేరితే ఇంటర్ పూర్తి చేసిన తరువాత సర్టిఫికెట్ తో బయటకు రావచ్చున్నారు. అలాగే ఈ విద్యా సంవత్సరం మార్చిలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న వారికి మాత్రమే ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 13వ తేదీ వరకు ఆన్‌లైన్ లో లేదా నేరుగా గురుకుల పాఠశాలను సందర్శించి దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ప్రవేశ పరీక్ష జిల్లాలో ఎంపిక చేసిన కేంద్రాలలో ఒఎంఆర్ విధానంలో పరీక్ష ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు వార్షిక అదాయం రూ.లక్షలోపు ఉండి, తెల్ల రేషన్ కార్డు దారులై ఉండాలని ప్రిన్సిపల్ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇంటర్ పరీక్షకు 67 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఇంటర్ ద్వితీయ సంవత్సరం బోటని, మాథ్స్ 2ఎ, సివిక్స్, ఒకేషనల్ పరీక్షకు సంబంధించి 67మంది గైర్హాజరయ్యారని పరీక్షల కస్టోడియన్ అధికారి డి.విజయ కుమార్ శుక్రవారం తెలిపారు. రాష్ట్ర వ్యాప్త పరీక్షల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం పరీక్షకు మండలంలోని డా.మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల, తార జూనియర్ కళాశాల, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన మొత్తం 694 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 627 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. 67 మంది గైర్హాజరయ్యారు. డాక్టర్ ఎంజిఆర్.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 104మందికి 94 మంది హాజరు కాగా 10 మంది , తార కళాశాలలో 188 మందికి 162 మంది హాజరు కాగా 26 మంది, గురుకుల పాఠశాలలో 220 మందికి గాను 202 మంది హాజరు కాగా 18 మంది గైర్హాజరయ్యారు.అ లాగే ఒకేషనల్ విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పరీక్షకు 182మందికి 169 మంది హాజరు కాగా 13మంది గైర్హాజరైనట్లు కస్టోడియన్ తెలిపారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతి

డిఎల్‌పిఒకు సమస్యలు వివరిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - ఆలమూరు:

స్థానికంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ లంక వర ప్రసాదరరావు నేతృత్వంలోని ఎంపిటిసి సభ్యులు యర్రంశెట్టి మంగాదేవి, భావిశెట్టి తాతాజీ అధికారులకు విన్నవించారు. మూలస్థాన అగ్రహారంలో డిఎల్‌పిఒ, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఎ.రాజు శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక రామాలయం వెనుకనున్న సుమారు ఐదు ఎకరాల చెరువు పూడికతో నిండిపోయింది. నీరు నిల్వ చేసే మార్గం లేక చిట్ట డవిని తలపించే విధంగా తయారైందని, విష సర్పాలకు నిలయంగా మారిందని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. లంక పొలాలకు వెళ్ళే ఏటిగట్టు ర్యాంపు తీవ్రంగా దెబ్బతినడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాల కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సరియైన సౌకర్యాల కల్పన లేక యేళ్ల తరబడి నిరూపయోగంగా ఉన్న స్థానిక శ్మశాన వాటికను అన్ని విధాల మండల ప్రజా పరిషత్ నిధులతో అభివృద్ధి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. స్పందించిన డిఎల్‌పిఒ రాజు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి విధాల సహకరిస్తామని, నిధుల మంజూరుపై ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చిక్కాల వీరమాత, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విదేశీ వ్యవహారాలపై హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

స్థానికంగా సరైన ఉపాధి దొరకక విదేశాలకు వెళ్లి కుటుంబాలను పోషించు కోదలచినవారు, విదేశాలకు వెళ్లి వివిధ కారణాల తో తిరిగి వచ్చి మరలా వెళ్లాలనుకునే వారు, విద్యాభ్యాస నిమిత్తం కుటుంబాలతో వెళ్లే వారి సౌకర్యార్థం విదేశీ వ్యవ హారాల హెల్ప్ డెస్క్ ను వారం రోజుల లో స్థానిక కలెక్టరేట్ ప్రాంగణం నందు ఏర్పాటు చేస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ నందు కోఆర్డినే షన్ సెక్షన్ పోస్టల్ సూపరింటెండెంట్‌లతో సమావేశం నిర్వహించి హెల్ప్ డెస్క్ విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విదేశాలకు వెళ్లదలచిన భారతీ య పౌరులకు సహాయం అందించే ఒక ముఖ్య మైన మార్గదర్శినిగా ఈ హెల్ప్ డెస్క్ పనిచేస్తుం దన్నారు. ఇది పలు రకాల సేవలను అందిస్తుందన్నా రు. ముఖ్యంగా ఏజెంట్ల, సంప్రదింపుదారుల ద్వా రా విదేశాలకు వెళ్లి మోస పోకుండా ఈ విభాగం తో ద్వాటును అందిస్తుంద న్నారు. విదేశాలకు వెలగల్చిన వారు నేరుగా ఈ హెల్ప్ డెస్క్ ను ఆశ్ర యిస్తే 18 దేశాలలో విద్యా ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పనకు మార్గనిర్దేశం చేస్తూ ప్రభుత్వపరంగా పాస్పోర్ట్, వీసా అనుమ తులకు సహకరిస్తుందన్నారు. 18 దేశాలలో ఆహారపు అల వాట్లు ఆచార వ్యవహా రాలు భౌగోళిక స్థితిగతులు అత్యవసర సందర్భంలో అనుసరించాల్సిన వ్యూహాలు వీటన్నింటిపై ముందుగా ఒక్కొక్క దేశానికి సంబంధించి ఒక్కొక్క కరపత్రాన్ని ముద్రించి అందిస్తుందన్నారు. విదేశాలలో ప్రయాణించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలతో పాటుగా వీసా, పాస్పోర్ట్ సంబంధిత సమాచారంతో జాగతం చేస్తూ హెల్ప్ డెస్క్ అన్ని అంశాలను పరిశీలించి పోస్టల్ డిపార్ట్మెంట్ కు పాస్పో ర్ట్ కోసం సిఫార్సు చేస్తుందన్నారు. తదుపరి వీసా పొం దేందుకు సూచనలు చేస్తుందన్నారు. ఇకపై కోనసీమ జిల్లా ప్రజలు సామా జిక ప్రసార సాధనాలలో వచ్చే విదేశాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వదంతులు నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి వదం తులు వచ్చిన సందర్భంలో వదంతులు మోసపూరిత మైనవా నిజమైనవా కావా అనే సందేహాలు ఉంటే 08856-236 388 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. ఏజెంట్లను సంప్రదింపుదారులను నమ్మి మోసపోవద్దని నేరుగా హెల్ప్ డెస్క్ ను ఆశ్రయించి చట్టబద్ధంగా విదేశాలలో అవకాశా లను అంది పుచ్చుకోవాలన్నారు. ముందు గా హెల్ప్ డెస్క్ లో అన్ని అంశాలు ధ్రువీకరించిన తదుపరి పాస్పోర్ట్ కొరకు పోస్టల్ శాఖకు సిఫార్సు చేస్తారని వారు పాస్పోర్టు కొరకు చర్యలు చేపడ తారని తదుపరి సంబం ధిత వీసా జారీకి సూచ నలు డెస్క్ ద్వారా ఇస్తారన్నారు. అదేవిధంగా విదేశాలలో అర్హతకు తగ్గ ఉద్యోగ, ఉపాధి అవక శాలు ఉన్నది లేనిది డెస్క్ ద్వారా పూర్తి సమాచారాన్ని అందిం చేందుకు నలుగురు సిబ్బంది తో కూడిన హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. వీరు ఆ యొక్క దేశాలలో ఉన్న ఉద్యోగాలు భౌగోళిక పరిస్థితులు ఆహారపు అలవాట్లు ఆచార వ్యవ హారాలు గూర్చి కరపత్రం ద్వారా తెలియజేస్తారని ఆ దేశపు విదేశీ వ్యవహారాల అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రవాస భారతీయులను అన్ని అనుమతులతో పంపిం చేందుకు చర్యలు తీసు కుం టారన్నారు. అదేవిధంగా విదేశాలకు వెళ్లి వచ్చినవారు ద్వారా అక్కడి సమాచారాన్ని విదేశాలకు వ్యక్తు లను పంపే ఏజెంట్లు సంస్థలు ద్వారా కూడా సమాచారాన్ని సేకరించడం జరుగుతుందని తెలిపారు. వీటన్నింటినీ క్రోడీకరించి విదేశాలకు వెళ్లే వారికి తగు మార్గ నిర్దేశం చేస్తూ చట్టపరంగా వెళ్లేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. సర్టిఫికేషన్ విధివిధానాల నమూనాలను రూపొందించాలని డిఆర్ఒను ఆదేశించారు. ఈ యొక్క హెల్ప్ డెస్క్‌కు నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్.రాజకుమారి, సమన్వయ కర్తగా వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, హెల్ప్ డెస్క్ సిబ్బందిగా సత్తిబాబు, నాగేంద్ర కానిస్టేబుళ్లను ఎస్‌బి సఫియా, జి.నాగ సుశీల, గ్రామ సచివాలయ మహిళ కానిస్టేబుళ్లను నియమించామన్నారు. వీరు ఉదయం 10 నుండి సాయం త్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి డిఆర్ఒ నోడల్ అధికారి బిఎల్ఎన్.రాజకుమారి, సమన్వయకర్త జి.రమేష్, ఇండియన్ పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్.నవీన్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

నేరాలు ఘోరాలు

బైకులు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి శివారు వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకం వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు గాయాల పాలయ్యారు. ప్రైవేట్ సంస్థలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్న చిడిపి గ్రామానికి చెందిన షేక్ పీర్ సాహెబ్, లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న బల్లిపాడు గ్రామానికి చెందిన పోనుకుమాటి నవీన్ మోటార్ సైకిల్‌పై ఎదురెదురుగా వెళ్తూ ఢీకొన్నారు. గాయపడినన ఇద్దర్నీ 108లో రాజమండ్రి తరలించారు. ఈ ప్రమాదంలో రెండు స్కూటర్లు నుజ్జునుజ్జు అయ్యాయి.

గ్యారేజీలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - ఆలమూరు

కారు గ్యారేజీలో అగ్నిప్రమాదం చోటు చేసుకుని రెండు కార్లు దగ్ధమైన ఘటన మండలంలోని జొన్నాడలో గురువారం అర్ధరాత్రి జరిగింది. 216(ఎ) నెంబరు గల జాతీయ రహదారి చెంతన ఉన్న కాలా సురేష్‌కు చెందిన కారు గ్యారేజీలో వెలుపల గురువారం అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగాయి. ఆ సమయంలో వర్కర్లు ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. ఖరీదైన రెండు కార్లు అగ్నికి ఆహుతయ్యాయని వాటి విలువ సుమారు రూ.ఐదు లక్ష లు ఉంటుందని గ్యారేజ్ యజమాని తెలియజేశారు. విషయం తెలుసుకున్న హైవే పోలీస్ సిబ్బంది, అగ్నిమాప సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేసి వివరాలు సేకరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారు పెట్రోల్ బంకు సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వై.రామవరం మండలం చవిటి దిబ్బల గ్రామానికి చెందిన వలల చిన్నబ్బాయి జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఆర్ఎస్ విజయదుర్గ ఫారెస్ట్ డిపార్ట్మెంట్లో పనిచేస్తుంది. ఇరువురూ శుక్రవారం ఉదయం మోటర్ బైక్‌పై వెళ్తుతుండగా కొత్తపల్లి గ్రామంలోని పెట్రోల్ బంకు దాటుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో వలల చిన్నబ్బాయి అక్కడికక్కడే మృతి చెందాడు. విజయదుర్గకు తీవ్ర గాయాలు కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై గోకవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కంటైనర్ దగ్ధం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి జాతీయ రహదారి డైమండ్ జంక్షన్ సమీపంలో హైదరాబాద్ నుంచి అనకాపల్లికి పార్శిల్ లోడుతో వెళుతున్న లాజిస్టిక్ కంటైనర్ శుక్రవారం దగ్ధమైంది. కేబిన్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి కంటైనర్ దగ్ధమైంది. దీంతో కంటైనర్‌లోకి మంటలు వ్యాపించడంతో లోపల ఉన్న సుమారు 80 లక్షలు విలువచేసే సామాగ్రికాలి బూడిదయ్యాయి. డ్రైవర్ అప్రమత్తమై ప్రాణాలు దక్కించుకున్నాడు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపుచేశారు. దేవరపల్లి సిఐ నాయక్, ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఘటనా ప్రాంతాన్ని సందర్శించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

భార్యపై చాకుతో దాడి

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం గ్రామానికి చెందిన వివాహితపై భర్త చాకుతో విచక్షణారహితంగా దాడి చేసిన సంఘటనలో పోలీసులు నిందితుని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక దళిత పేటకు చెందిన ఏమని భవాని, డి.పోలవరానికి చెందిన లోవరాజుకు ఇచ్చి కొద్దికాలం క్రితం వివాహం చేశారు. భార్యపై అనుమానంతో లోవరాజు తరచూ గొడవపడేవాడు. దీంతో భవాని అన్నవరంలో తమ పుట్టింటి వద్ద ఉంటోంది. శుక్రవారం లోవరాజు భార్య వద్దకు వచ్చి ఆమెతో గొడవపడి చాకుతో విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచాడు. స్థానికులు బాధితురాలిని చికిత్స నిమిత్తం తుని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిందితుని అదుపులో తీసుకున్నట్టు ఎస్ఐ హరిబాబు తెలిపారు

లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

విజయవాడ నుంచి కాకినాడకు సరుకులు రవాణా చేస్తున్న లారీ బోల్తా పడి, డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. విజయవాడ నుంచి కాకినాడ డిమార్ట్‌కు సరుకులు రవాణా చేసే కంటైనర్ రోడ్డుకు అడ్డుగా బోల్తా పడడంతో తీవ్రగాయాలైన డ్రైవర్‌ను స్థానికులు కాకినాడ ప్రభుత్వాఆసుపత్రికి తరలించారు. కంటైనర్‌ను పోలీసులు రోడ్డుపై తొలగించారు.

ఆటో ఢీకొని యువకునికి గాయాలు

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట-జి.రాగంపేట రోడ్డు జగనన్న కాలనీ వద్ద శుక్రవారం ఆటో ఢీకొని యువకునికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటో జగనన్న కాలనీ నుండి మెయిన్ రోడ్డు మీదకు వస్తున్న సమయంలో సైకిల్‌పై జగనన్న కాలనీకి యువకుడు వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. లంకా పవన్ కుమార్ తలకు తీవ్ర గాయం కాగా అతనిని చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

శిక్షణలో మాట్లాడుతున్న సీతారామశర్మ

అభ్యుదయ రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-గండేపల్లి

ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక పరిధిలోని 13 గ్రామాలకు చెందిన సర్పంచులకు, అభ్యుదయ రైతులకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు ఏ విధంగా పరిశోధన, విస్తరణ ద్వారా చేయూతనందిస్తుందో ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎ.సీతారామ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

పిఎం ఐఎస్ఆర్ ప్రక్రియ చేపట్టాలి

ప్రజాశక్తి - అమలాపురం

భవన, ఇతర నిర్మాణ, అసంఘటిత రంగ కార్మికుల కు చెందిన 21-24 మధ్య వయస్సు గల పిల్లలకు పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ రిజిస్ట్రేషన్(ఐఎస్ఆర్) ప్రక్రియ చేపట్టాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప కార్మిక కమిషనర్ టి. నాగలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు భవన నిర్మాణ, ఆసంఘటిత రంగ కార్మికుల పిల్లలందరూ, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు . ఇంటర్న్‌షిప్ స్కీమ్కు అర్హత సాధిం చడానికి ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలని, ఐటిఐ నుంచి సర్టిఫికెట్, పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుంచి డిప్లొమా లేదా బిఎ, బిఎస్‌సి, బికాం, బిసిఎ, బిబిఎ లేదా బిఫార్మ్ వంటి డిగ్రీ కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ లేదా దూర విద్య ప్రోగ్రాముల్లో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హుల న్నారు. అభ్యర్థి వయసు 21 నుంచి 24 సంవత్స రాల మధ్య మాత్రమే ఉండాలన్నారు. మార్చి 12 వరకు గడువు ఉందని మార్చి 12వ తేదీ లోగా pmintern ship.mca. gov.in లాగిన్ అయ్యి దరఖాస్తు చేసుకుని ఆ యొక్క పథక లబ్ధిని పొందాలని ఆమె ప్రకటనలో కోరారు.

పి4 సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

శిక్షణలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు పి -4సర్వేపై శుక్రవారం పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఒక రోజు శిక్షణా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు నుద్దేశించి ఎంపిడిఒ టిఎస్.వెంకటాచార్య మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాల్లో ఆర్థిక సాధికారితను తీసుకురావడానికి పి -4 సర్వే విధానం దోహదం చేస్తుందని సూచించారు. పి -4 సర్వే ద్వారా గ్రామాలలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ మార్గ దర్శకలా మేరకు సర్వే వివరాలను ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. నిరుపేదల జీవన ప్రమాణాల్లో మార్పు తీసుకు వచ్చేందుకు పి -4సర్వే ఉపాయుక్తం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ ఎంవి.సుబ్బలక్ష్మి, అసిస్టెంట్ స్టాటిటికల్ అధికారి కెఎల్ఎన్.శాస్త్రి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - కొత్తపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మహిళా దినోత్సవం

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కళాశాల ప్రిన్సిపల్ కెపి.రాజు అన్నారు. శుక్రవారం స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులకు మహిళల భద్రత- పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి పోటీలలో గెలుపొందిన విజేతలకు పోలీస్ శాఖ వారు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే కళాశాలలోని ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ పోటీలు నిర్వహించి పోటీల్లో గెలిచిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం కళాశాలలో పనిచేస్తున్న మహిళ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులు, ఐక్ యు ఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.అంకమరావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరి డాక్టర్ కె.సత్యనారాయణ, డాక్టర్ డిసిహెచ్ పాపారావు, మహిళ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ముమ్మిడివరంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరం

చిన్నారులలో వచ్చే గ్రహణ: మొర్రికి చికిత్స అందిందుకు బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హస్పటల్ మరియు స్మైల్ ట్రైన్ ఫౌండేషన్ సౌజన్యంతో జిల్లా సమగ్ర శిక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని డిఇఒ డాక్టర్ సలీమ్ భాషా పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలో జిల్లా కార్యాలయాల ప్రాంగణంలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జిల్లా సహిత విద్య ఆధ్వర్యంలో గ్రహణం మొర్రి , గ్రహణ శూల గ్రస్తులకు ఏర్పాటు చేసిన శిబిరాన్ని డిఇఒ డాక్టర్ బాషా రిబ్బన్ కట్ చేసి ప్రారబించారు. ఈ ఉచిత స్క్రీనింగ్ క్యాంపునకు హాజరైన 44 మందికి ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ ముకుంద రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించి 36 మందిని ఆపరేషన్‌కుఎంపిక చేశారు. వీరందరికీ హైదరాబాద్ లోని బసవ తారకం కేన్సర్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్యా సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ, ఎఫ్ఎఒ జి.ప్రవీణ్ కుమార్, ఎఎస్ఒ కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్తిబాబు రాజు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - అల్లవరం

క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న సత్తిబాబు రాజు

రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అల్లవరం మండల టిడిపి అధ్యక్షులు దెండుకూరి సత్తిబాబు రాజు బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ వేగేశ్న సూర్య నారాయణరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో దెండుకూరి సత్తిబాబురాజు డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఈసందర్భంగా సత్తిబాబు రాజు మాట్లాడుతూ క్షత్రియ కార్పొరేషన్ ద్వారా క్షత్రియుల్లో ఉన్న పేదవర్గాల అభ్యున్నతికి కషిచేస్తానన్నారు. అదేవిధంగా ప్రతిభ ఉండి చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న క్షత్రియ విద్యార్థులకు ఆర్థికపరమైన ప్రభుత్వ తోడ్పాటునందిచడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెంపుకు కార్పొరేషన్ ద్వారా కషిచేస్తానన్నారు. సత్తిబాబు రాజును స్థానిక ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు తదితరులు అభినందనలు తెలిపారు.

పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని వినతి

ప్రజాశక్తి -మామిడికుదురు

ఈదరాడ పాఠశాలను సందర్శించిన ఎంఇఒ

ఈదరాడ (సిద్ధార్థ పేట)లో ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కుసుమ ప్రసాద్ ఎంఇఒకు విన్నవించారు సామాజిక తనిఖీలో భాగంగా శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి మోకా వెంకన్న బాబు, సిఆర్ఎం టి.మణి కుమార్ స్కూల్‌ను సందర్శించారు. మధ్యాన భోజన పథకం కొత్త మెను అమలు తీరును పరిశీలించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు షబ్బీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఎపిడబ్ల్యూజెఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రావులపాలెం

ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ సత్యానందరావు

స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు బంగారాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఎపిడబ్ల్యూజెఎఫ్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరేషన్ సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, డిస్ట్రిబ్యూటర్ కమిటీ వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, ముదునూరి వెంకటరాజు, గుత్తుల పట్టాభి రామారావు, మాసాబత్తుల ఆనందరావు, కాసా సాగర్,ఫెడరేషన్ కార్యదర్శి ప్రసాద్ కుమార్, ఉపాధ్యక్షుడు గనిరాజు,సభ్యులు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక విశ్వకవి వేమన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కెపి.రాజు అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్, జువాలజీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఎంఎఫ్‌జి రావులపాలెం బ్రాంచ్ వారిచే మహిళా విద్యార్థులకు బ్రెస్ట్ కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. . ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ బ్రెస్ట్ కేన్సర్, సర్వికల్ కేన్సర్ లు అనేవి ఈ మధ్యకాలంలో మహిళలలో ఎక్కువగా కనిపిస్తు ఉంటున్నాయి. అలాంటి లక్షణాలు ఏమైనా కనిపించినచో వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని వాటి మీద పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా 35 సంవత్సరాల పైబడిన వారు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకుంటే వాటిని అరికట్టవచ్చని తెలియజేశారు. అనంతరం వంద మంది విద్యార్థులకు, అధ్యాపకులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ జపాన్ ఆర్గనైజేషన్ ఈ ప్రోగ్రామ్స్ ఇండియా లో ఆర్గనైజ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జి.శ్రీనివాసులు, వైద్యులు గ్రేస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డిసిహెచ్.పాపారావు, డాక్టర్ కె.అంకమ్మరావు, డాక్టర్ కె.సత్యనారాయణ, సిహెచ్.నాగరాణి, బి.వినయ్ కుమార్, ఎస్ఎంఎఫ్‌జి సంస్థ కో- ఆర్డినేటర్ రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 727/2023

Between:
Kandakatla Veera Venkata Lakshmi, W/o. Shiva Shankar, Hindu, aged 40 years, D.No. 35-10-3, Mangalavarapu peta, Rajamahendravaram. ***...Plaintiff***
AND
Geddam Raja Reddy, W/o. Malla Reddy, Hindu, aged 62 years, Business, D.No. 36-13-2/3, Adireddyvari Veedhi, Near Velamala Ramalayam, Innispeta, Rajamahendravaram. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 26-3-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **ఎస్.కుమార్**
07-3-2025 అడ్వకేట్స్, రాజమండ్రి

CHANGE OF NAME

I, **BONI JASHUVA RATNAM**, S/o. Boni Diva Sadguna Rao, R/o. D.No.2-52-21, Srinagar, Kakinada - 533 003, Kakinada District, A.P., have changed my name from **Boni Jashuva Ratnam** (old Name) to **BONI JASHUVA** (new Name). This is for all purposes.

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM

e-Procurement Tender Notice dt. 06-03-2025

Tender Notice No. 212, 213, 214 & 224/MCR/General/2024-25 with total EC Value of Rs. 65,74,199/-

Name of the Scheme	General Funds	General Funds
No. of Works	02 Works	02 Works
Bid Document download starting date	05-03-2025 at 10.00 P.M	06-03-2025 at 10.00 A.M
Bid Document download end date	20-03-2025 at 2.00 P.M	20-03-2025 at 2.00 P.M
Last date and Time for receipt of Bids	20-03-2025 at 2.30 P.M	20-03-2025 at 2.30 P.M
Commercial Bid Opening date	20-03-2025 at 3.00 P.M	20-03-2025 at 3.00 P.M

Name & Address of the Concerned Officer Commissioner, Municipal Corporation, Rajamahendravaram.
Further details can be seen @ e-procurement market place at www.tender.apeprocurement.gov.in
Sd/- **KETAN GARG**, IAS.,
Commissioner, Municipal Corporation, Rajamahendravaram

పురపాలక సంఘ కార్యాలయం, కొవ్వూరు

ఆర్.ఒ.సి. నెం. 5(1)/2025/ఇ1 తేది.07-03-2025

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో మొత్తము రూ. 75.37 లక్షల విలువ గల (8) పనులను చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.07-03-2025 సాయంత్రం గం॥ 5.00 నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.24-03-2025 సాయంత్రం గం॥ 4.00లకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.24-03-2025 సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.24-03-2025 సాయంత్రం గం॥ 5.00 నుండి

సం/- **టి.నాగేంద్రకుమార్**
కమిషనర్, కొవ్వూరు పురపాలక సంఘము

సామర్లకోట పురపాలక సంఘం
ఇంజినీరింగ్ విభాగము

ఆర్.ఒ.సి. నెం. 728/2020-ఇ1 తేది: 05-03-2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

సామర్లకోట పురపాలక సంఘం 15వ ఆర్థిక సంఘం నిధులు ఇ.సి.వి. 76.41 లక్షలతో 14 పనులు, జనరల్ నిధులతో ఇ.సి.వి. రూ. 24.33 లక్షలతో 7 పనులను చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిని ఆన్లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేది : ది. 06-03-2025 ఉదయం గం॥ 10.30 ల నుండి
2. టెండర్లు స్వీకరించుటకు ముగింపు తేది : ది. 20-03-2025 ఉదయం గం। 10.30ల వరకు

తదుపరి వివరముల కొరకు www.tender.apeprocurement.gov.in నందు 'e' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ వెబ్‌సైట్ నందు పొందవచ్చు.

సం/- **కమిషనరు**
సామర్లకోట పురపాలక సంఘం

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ఈ సమాజంలో ప్రతి మహిళ శక్తివంతమైన వారిగా ఎదగాలని మనసారా కోరుకుంటూ... మహిళలందరికీ ఇవే మా హృదయపూర్వక మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...

ఎ.గజలక్ష్మి గారు
ఇన్‌చార్జ్ సి.డి.పి.ఒ., కొత్తపేట

జి.నాగ సత్యవేణి
ICDS సూపర్‌వైజర్, ఊబలంక సెక్టార్

వై.హిమశ్రీ
ICDS సూపర్‌వైజర్, రావులపాలెం సెక్టార్

షేక్ ఫాతిమా బీబీ
ICDS సూపర్‌వైజర్, గోపాలపురం సెక్టార్

ఒరిజినల్ దస్తావేజు పోయినది

దాసరి శ్రీలక్ష్మి, W/o. రామకృష్ణ, డో.నెం. 86-1-5-1, జె.ఎన్.రోడ్డు, మంతెన గార్డెన్స్, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ దస్తావేజు నెం. 8564/2014, Dt. 14-07-2014,** కడియం సబ్ రిజిస్టర్ వారి ఆఫీసులో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు **ది. 01-3-2025వ తేదీన** కడియం సబ్‌రిజిస్టర్ ఆఫీసు నుండి ధవళేశ్వరం వస్తుండగా ధవళేశ్వరం బస్టాండ్ ఏరియా వద్ద పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

దాసరి శ్రీలక్ష్మి
డో.నెం. 86-1-5-1, జె.ఎన్.రోడ్డు
మంతెన గార్డెన్స్, రాజమహేంద్రవరం
తూ॥గో॥జిల్లా, సెల్: 93936 92323

పాస్‌పోర్టు పడిపోయినది

కడియాల దుర్గాప్రసాద్, తండ్రి: నరసింహారావు అను నేను కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, మల్లిశాల గ్రామ కాపురస్తుడిని. నా పాస్‌పోర్టు IND B0436869 నంబర్ కలిగిన పాస్‌పోర్టు మల్లిశాల నుంచి జగ్గంపేట వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది నంబర్‌ను సంప్రదించగలరు.

కడియాల దుర్గాప్రసాద్
మల్లిశాల గ్రామం, జగ్గంపేట మండలం
కాకినాడ జిల్లా
సెల్: 93988 01412

గౌరవ ఆం.ప్ర. రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, విజయవాడ.

I.A. No. 408/2024 in F.A. No. 207/2024

బిట్వీన్:
కాజ పద్మ ...పిటీషనర్ / అప్పిలెంట్
మరియు
రామయ్య వేణు మరియు ఇతరులు ... ప్రతివాదులు

ఆర్1 : మొదటి ప్రతివాది :
రామయ్య వేణు, తండ్రి : రామయ్య, మేనేజింగ్ డైరెక్టర్ కమ్ బిల్డర్, రాఖీ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం.73-22-4ఎ, ప్లాట్ నెం.28, గెయిల్ ఆఫీసు వెనుక సందు, బి.కె.నగర్, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమహేంద్రవరం-533103, తూర్పుగోదావరి జిల్లా.

ఆర్2 రెండవప్రతివాది :
రాఖీ అవెన్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, రిప్ బై ఇట్స్ మేనేజింగ్ డైరెక్టర్ కమ్ బిల్డర్, రామయ్య వేణు, డోర్ నెం.73-22-4ఎ, ప్లాట్ నెం.28, గెయిల్ ఆఫీసు వెనుక సందు, బి.కె.నగర్, ఎ.వి. అప్పారావు రోడ్డు, రాజమహేంద్రవరం-533103, తూర్పుగోదావరి జిల్లా.

గౌరవ శ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ వారి ఉత్తర్వులు తేది 21-1-2025 ప్రకారం పైన తెలిపిన ప్రతివాదులకు ఈ విధంగా తెలియ జేయటమైనది. వాయిదాతేది : 12-3-2025న పైన తెలిపిన ప్రతివాదులు ప్రత్యక్షంగా గానీ, తమ న్యాయవాదుల ద్వారా గానీ శ్రీ కమీషన్ వారి ముందు ఉదయం 10-30 గం.లకు హాజరు కాగలరని, లేనిచో పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయుచున్నాము.

స్థలం:రాజమహేంద్రవరం, **ఇట్లు**
తేది : 7-3-2025 **కూశెట్టి శివప్రసాద్,**
ముద్దాడ సత్యనారాయణ,
పిటీషనరు తరపు న్యాయవాదులు
విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.
సెల్ : 9885416001.